రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 101. ద్వారకామయిలో దివ్యచరణాలు

ప॥ ద్వారకామయిలో దివ్యచరణాలు

వరభక్తహృదయాల హరిచందనాలు

నశ్వర ప్రపంచాన శాశ్వతసూక్తాలు

విశ్వ మానవకోటి విమలవేదాలు ॥ద్వారకా॥

చ॥1॥ సకలార్థ సాధనలు సద్గురు పాదాలు

శరణన్నవారికివి చలివేందిరాలు

పరమపావని గంగ పుట్టింటి పాదుకలు

ప్రేమాతపజ్ఞాన చంద్రకిరణాలు ॥ద్వారకా॥

చ॥2 సమాధి ప్రకటిత స్వర్ణ ప్రబోధాలు

వేదాంతరూపాలు వందనయుతాలు

చిన్మయ చైతన్య సందేశశిఖరాలు

మృణ్మయ జీవన ముక్తి సోపానాలు ॥ద్వారకా॥